# బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయం

**ఆమనగల్లు పట్టణం గులాబీమయం**

**బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

**ప్రచార రథం ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

ఆమనగల్లు, అక్టోబర్ 20 : ఎన్నికల వేళ అభివృద్ధిని చూసి ఆలోచించి ఓటు వేయాలని ఆమనగల్లు మండల, మున్సిపాలిటీ ప్రజలకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సూచించారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో పాటు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి ఎన్నికల ఇన్‌చార్జి గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అంతకు ముందు పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పూజలు చేశారు. బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకుడు సయ్యద్ ఖలీల్ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు దట్టి కట్టారు. అనంతరం ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ తన సొంత నిధులతో చేయించిన ప్రచార రథాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన రహదారి గుండా కళాకారుల ఆటపాటలు, డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీగా మండల పరిషత్ ఆవరణలో ఉన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఘన విజయం సాధించి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టిన కేసీఆర్‌కు ద్రోహం చేసి, బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ అభ్యర్థిగా వస్తున్నాడని, ఆయనకు కేసీఆర్‌ను విమర్శించే స్థాయి లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ 6 సూత్రాలు అని ప్రజలను మోసం చేయాలని చూస్తుందన్నారు. బీజేపీ నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన జాతీయ బీసీ కమిషన్ సభ్యుడిగా ఉండి ఎంత మంది బీసీలకు న్యాయం చేసిండో చెప్పాలన్నాడు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి ఎన్నికల ఇన్‌చార్జి గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 60 ఏండ్లలో జరుగని అభివృద్ధి తొమ్మిదేండ్లలో చేసి చూపించిన ఘనుడు సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన జరుగాలంటే సీఎం కేసీఆర్ మళ్లీ సీఎంగా రావాలన్నారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ నేనావత్ అనురాధ, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మండల, పట్టణ అధ్యక్షుడు అర్జున్ రావు, నేనావత్ పత్యానాయక్, నిట్ట నారాయణ, ఎంపీటీసీ కుమార్, కౌన్సిలర్లు కమఠం రాధమ్మ, సోని, బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ విభాగం నాయకుడు సయ్యద్ ఖలీల్, బీఆర్ఎస్ నాయకులు కేశవులు, శ్రీనివాస్, కమఠం వెంకటయ్య, సాయిలు, ఆంజనేయులు, పరమేష్, రాజు, శంకర్, పరమేశ్, యువజన విభాగం నాయకులు ప్రసాద్, వెంకటేశ్, రమేశ్, సతీశ్, భాస్కర్, రమేశ్, విక్రం, కంబాలపల్లి అల్లాజీ, శ్రీను, మైసయ్య, వెంకటయ్య, రమేశ్‌నాయక్, రేపని విజయ్, జంతుక శివ, శ్రీరామ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం

**ఎంపీపీ కమ్లీమోత్యానాయక్**

కడ్తాల్, అక్టోబర్ 20: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అధికారులు హాజరయ్యారు. పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా సభ దృష్టికి తీసుకువచ్చారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియామాలను పాటించాలని సూచించారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, ఎంపీటీసీలు లచ్చిరాంనాయక్, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, మంజుల, నిర్మలమ్మ, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, తులసీరాంనాయక్, సుగుణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎక్సైజ్ ఎస్ఐ యాదయ్య, పశువైద్యాధికారి భానునాయక్, ఏంపీవో మధుసూదనాచారి, ఏవో శ్రీలత, ఏఈలు పరమేశ్, నరేందర్, నిఖిల, శ్రావ్య, ఏపీఎం రాజేశ్వరి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 20 : ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు కొత్త కిషన్‌గౌడ్, ప్రధానకార్యదర్శి కోట వెంకట్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. మండల కేంద్రంలో నూతన పోలీస్‌స్టేషన్, రెవెన్యూ కార్యాలయం ఏర్పాటు చేశామని, రాబోయే రోజుల్లో మండల పరిషత్ కార్యాలయాన్ని తీసుకొస్తామని తెలిపారు. ప్రతిపక్షాల దిమ్మెతిరిగేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రైతు బంధు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బాటసింగారం రైతు సేవా సహకారం సంఘం చైర్మన్ విఠల్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు చక్రవర్తిగౌడ్, సర్పంచ్‌లు కిరణ్‌కుమార్‌గౌడ్, ఎంపీటీసీలు సీక సాయికుమార్‌గౌడ్, వెంకటేశ్‌యాదవ్, నాయకులు మహేందర్‌గౌడ్, యాదగిరి, యాదయ్యగౌడ్, గౌరీశంకర్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, జీవన్‌కుమార్‌రెడ్డి, రాజారాంచారి, శ్రీశైలంగౌడ్, జంగయ్య, చెరుకు భాస్కర్‌గౌడ్, శేఖర్, పాండు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**భారీగా బీఆర్ఎస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు**

**బీఆర్ఎస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు**

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మారెడ్డి తిరుమల్‌రెడ్డి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు 80 మంది నాయకులు, కార్యకర్తలు చేరారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజారాంచారి, గ్రామశాఖ అధ్యక్షుడు మహేందర్‌ముదిరాజ్, నాయకులు జంగయ్యగౌడ్, శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు

## మహిళ మెడలో పుస్తెల తాడు అపహరణ

ఆదిబట్ల, అక్టోబర్ 20: ఇంట్లో మహిళ నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెల తాడు ఎత్తుకెళ్లిన ఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలోని ఎన్ఎస్ ఆర్‌నగర్ కాలనీకి చెందిన రజిత శుక్రవారం మధ్యాహ్నం తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి చొరబడి ఆమె మెడలో ఉన్న 3.5 తులాల బంగారు పుస్తెల తాడును ఎత్తుకెళ్లాడు. దీంతో వెంటనే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు. దాని విలువ దాదాపు రూ.2లక్షల విలువ ఉంటుందని ఎస్ఐ తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNEY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 20 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ మున్సిపల్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందటం కోసం ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిందని, మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అబివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

## ఊరూరా ముమ్మర ప్రచారం

**కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి**

మంచాల, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మంచాల ఎంపీపీ జాటోతు నర్మద అన్నారు. శుక్రవారం మంచాల మండలం దాద్‌పల్లి, చీదేడు, చిత్తాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఎన్ని ప్రచారాలు నిర్వహించినా నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేసే కిషన్‌రెడ్డికే ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు చీరాల రమేష్, బహదూర్, నాయకులు ఏర్పుల చంద్రయ్య, పుల్లారెడ్డి, నాగరాజుగౌడ్, వెంకటేశ్‌గౌడ్, రవి, రఘునాయక్, భిక్షపతి, రాజేందర్, పరమేశ్, మల్లేశ్, సత్తయ్య, చంద్రయ్య, పెద్దిరాజు, మహిపాల్, యాదగిరి, శ్రీను బాలకృష్ణ, రాములు, సుధాకర్, శివకుమార్, ప్రసాద్, మారుతి పాల్గొన్నారు.

## పేదలకు లబ్ధి చేసేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

**మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వెంకటేశ్**

తలకొండపల్లి, అక్టోబర్ 20 : పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ఉందని మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. తలకొండపల్లి మండలంలోని మెదక్‌పల్లి, సంఘాయపల్లి గ్రామాల్లో ప్రచారం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నిర్మల, సర్పంచ్ ధరణి, శివవంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్, మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, ఆలయ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, వెంకటయ్య, ఆంజనేయులు, రాములు, జగన్, మల్లేశ్, శ్రీనివాస్, యాదగిరి, సత్యనారాయణ, అశోక్, రాజు, కుమార్, జంగయ్య పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962